ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.23.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయనున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.
2. యూరియా సరఫరాపై రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర మంత్రులు విజ్ఞప్తి చేశారు.
3. మూసీ నది పునరుజ్జీవనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.
4. 9 రోజుల జాతీయ క్రీడల వేడుకలు ఈ రోజు హైదరబాద్ లో ప్రారంభమయ్యాయి.

--------------------------------

**KISHAN REDDY**

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా మొత్తాన్ని విడుదల చేస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఈరోజు హామీ ఇచ్చారు. అదనంగా మరో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. రామగుండంలో సాంకేతిక కారణాల వల్ల యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని తెలిపారు. హైదరాబాద్ లో ఈరోజు విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనను సంప్రదించారని అన్నారు. రష్యా, చైనా నుండి దిగుమతులు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు. దేశం లోని బొగ్గు పరిస్థితులపై అమెరికా సుంకాలు ఎటువంటి ప్రభావం చూపవని, బొగ్గు ఎగుమతులను పెంచేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఖనిజ మార్పిడి విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందని త్వరలో వీటికి మార్గదర్శకాలు కూడా రూపొందిస్తామని తెలిపారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికపై స్పందిస్తూ... ఎన్డీఏ అభ్యర్థి కోసం ఎన్నికలు సజావుగా జరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నును సంస్థ తిరిగి చెల్లిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

**MSM/MSL**

--------------------------

**LEAD UREA**

రాష్ట్రంలో అవసరమైన యూరియా మొత్తాన్ని సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైదరాబాద్ లోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో యూరియా సరఫరాపై సమీక్షించారు. రామగుండం ఎరువుల కర్మాగారం పని తీరులో సమస్యలు లేకుండా శాశ్వత ప్రాతిపాదికన కార్యాచరణ చేపట్టాలని ఈ సందర్భంగా సంస్థ సీఈఓ ఆలోక్ సింఘాల్ ను మంత్రులు ఆదేశించారు. రామగుండం ఫర్టిలైజర్ సంస్థను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామిగా చూస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు ఒక వ్యాగన్ యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. కాగా యూరియా సరఫరాపై రైతులు ఆందోళన చెందవద్దని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

**MSL**

------------------------

**Urea- BRS**

రైతులకు తగిన మోతాదులో యూరియాను సరఫరా చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ బాధ్యతలను విస్మరించే ప్రయత్నం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఈ రోజు ఆరోపించింది. అవాస్తవ ప్రకటనలు చేయకుండా యూరియా డిమాండ్ ను తీర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మాజీ మంత్రి టి. హరీష్ రావు సామాజిక మాధ్యమ పోస్టులో డిమాండ్ చేశారు.

రైతులకు ఎరువులను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ దేశంలో ఏ రాష్ట్రం కూడా ఎరువుల కొరతను ఎదుర్కోవడం లేదని అన్నారు.

**MSL**

--------------------

## UREA MINISTER

యూరియా నిల్వలు, సరఫరాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ లు దృష్టి సారించాలని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం ఫోన్లో మాట్లాడారు. మండలాల వారిగా యూరియా పంపిణీ వివరాల నివేదికను ప్రతి రోజు అందజేయాలని కోరారు.

**పీటీసీ – కరీంనగర్**

------------------------

## Musi

మూసీ నది పునరుజ్జీవనానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఈరోజు పునరుద్ఘాటించారు. అడ్డంకులు ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టు విషయంలో వెనుతిరగమని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తు తరాల కోసం ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. హైదరాబాద్లో తెలంగాణ రీజినల్ చాప్టర్ ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా "ITPI నిర్వహించిన "సుస్థిర పట్టణీకరణ కోసం విధానాలు, వ్యూహాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ సదస్సును మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నిజమైన అభివృద్ధి పర్యావరణ సుస్థిరతో కలిసి సాగాలని అన్నారు. భవనాలు నిర్మించడం మాత్రమే వృద్ధి కాదని,

అందుకు అవసరమైన విధానాలను రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. నగరంలో పచ్చదనం విస్తరణ, కార్బన్ న్యూట్రల్ వృద్ధి, నీటి సంరక్షణ, సుస్థిరమైన రవాణా వంటి అంశాల్లో ఇప్పటికే రాష్ట్రం జాతీయస్థాయి ప్రమాణాలు నిర్దేశించిందని అన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా నగరాలను అభివృద్ధి చేయడంలో సాంకేతికత పాత్రను తెలియజేస్తూ.... వాతావరణ మార్పు, పట్టణంలో వరదలు, కాలుష్యం, భూగర్భ జలాల క్షీణత, పట్టణీకరణను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఐటిపిఐ అధ్యక్షులు ఎన్.కే పటేల్ కార్యదర్శి జనరల్ కూల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.

**MSL**

---------------------

**CPI**

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు రేపు అధికార లాంఛనాలతో జరుగుతాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

**MSL**

--------------------

**SPACE DAY**

ఈ రోజు రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా, అలాగే తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదకొండు ఏళ్లలో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించడం గొప్ప సంస్కరణ అని అన్నారు. సంస్కరణ, ప్రదర్శన, పరివర్తన అనే మంత్రంతో

అంతరిక్ష రంగంలో దేశం ముందుకు సాగుతుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత దేశ అంతరిక్ష సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచం చూసిందని అన్నారు. గగన్ యాన్ మిషన్ నుండి సొంత అంతరిక్ష కేంద్ర నిర్మాణం వంటి గొప్ప లక్ష్యాలతో భారత్ అంతరిక్ష రంగంలో ముందుకు సాగుతోందని భారత వ్యోమగామి శుభాంషు శుక్లా అన్నారు.

**NSD**

------------------------

**ADD SPACE DAY**

అంతరిక్ష రంగం విద్యార్థులకు విశేషమైన అవకాశాలు కల్పిస్తుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ చెప్పారు. అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఆకాశవాణితో మాట్లాడుతూ... భారతీయ అంతరిక్ష పరిశోదనలు, ప్రయోగాలు అంతరిక్ష రంగంలో దేశం పురోగతిని చాటి చెబుతున్నాయని అన్నారు.

**PTC -RS**

---------------------------

**NAVRATRI**

గణేష్ ఉత్సవాల పేరిట బలవంతంగా డబ్బులు వసూలు చేయడం లక్కీ డ్రా లాటరీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమంగా లక్కీ డ్రా నిర్వహించినందుకు ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఇటువంటి చర్యలను నిరోధించేందుకు పీడీ చట్టాన్ని అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. గణేష్ చతుర్థి పేరిట ఏవరైనా డబ్బులు వసూలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రామగుండం పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝా ప్రజలను కోరారు.

**PTC'S**

------------------------

**National Sports Festival**

చిన్న వయసు నుండే తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలపై ఆసక్తి కల్పించేలా క్రీడల వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర క్రీడా,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 9 రోజుల పాటు నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఈ రోజు మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నతనం నుండి విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి కల్పించడం, వారని ప్రోత్సహించడం వారి కుటుంబాలకు మాత్రమే కాకుండా యావత్ దేశానిక, సమాజానికి ప్రయోజనకరమని అన్నారు. ఈ 9 రోజుల్లో అన్ని వయసుల వారిని, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించినట్లు క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు.

**MSL**

---------------------

**Run:**

హైదరాబాద్ లో ఈ రోజు హైదరాబాద్ రన్నర్ సోసైటీ **HRS** ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎండీసీ మారథన్ 14వ ఎడిషన్ లో సుమారు 27 వేల మంది రన్నర్లు పాల్గొన్నారు. 2011 నుండి దేశంలో నిర్వహించిన రెండవ అతిపెద్ద మారథన్ గా ఈ కార్యక్రమం ఘనత సాధించింది. అధునాతన పద్ధతుల ద్వారా వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రీ సైక్లింగ్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తు చురుకైన జీవన శైలిని సమైక్యతను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.  హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ సమీపంలో మూడు రోజుల పాటు జరిగే ఈ మారథాన్ లో 5 వేలకు పైగా పాల్గొనే అవకాశం ఉంది. పీపుల్స్ ప్లాజా నుండి జీఎంసీ బాలయోగి స్టేడియం గచ్చిబౌలి వరకు రేపు 42 కిలో మీటర్ల ప్రధాన రేసు ఉంటుంది.

**MSL**

----------------------------

**Weather**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**MSL**

---------------------

**EMPLOYMENT**

ప్రతి నిరుద్యోగికి సహకారాన్ని అందించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అదికారులను కోరారు. హైదరాబాద్ లో ఈ రోజు తెలంగాణ ఓవర్ సిస్ మ్యాన్ పవర్ సీఓఎంతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిని మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**PN**

---------------------

**ADD GANESH**

ఇదిలా ఉండగా రానున్న పండగల నేపథ్యంలో కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం,నల్గొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు లా అండ్ ఆర్డర్ ను పర్యవేక్షించారు. గణేష్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబి ఉత్సవాల కోసం ఏర్పాట్లను సమీక్షించారు.

**డెస్క్**

----------------------

**RTI COMMISSINOR**

రాష్ట్ర కమిషన్ వద్ద దాదాపు 18 వేల పిటిషన్ లు పెండింగ్ లో ఉన్నాయని ఆర్టీఐ కమిషనర్లు పీ.వి. శ్రీనివాసరావు, అయోధ్య రెడ్డి, వైష్ణవి ఈ రోజు తెలియజేశారు. దశల వారిగా ఈ పిటిషన్లను పరిష్కరించేందుకు కమిషన్ జిల్లాలను సందర్శిస్తుందని తెలిపారు.

**బైట్ శ్రీనివాస రావు**

**పీటీసీ -వనపర్తి**

------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd AUG, 2025**
**MSL:BL (Released at 4.00PM) PAGE NO: 01**

**<u>KISHAN REDDY:</u>** Union Coal Minister G.Kishan Reddy today assured that the entire quantity of Urea due to Telangana state will be released. He said another 50 thousand metric tonnes of Urea will be released soon. Elaborating on the urea stocks, he said production at Ramagundam was stopped due to technical reasons. He said this at an interaction with the media in Hyderabad. He also said State Agriculture Minister Tummala Nageswar Rao is in touch with him. He also said the imports will be resuming from Russia and China. The minister also said the US Tariffs have no impact of coal situation in the country and efforts are on to increase exports of Coal. He further said the government is considering to have Mineral exchange policy for which guidelines will be framed soon. On Vice President's election, he exuded confidence that the election will be smooth sail for the NDA candidate. He further said Singareni workers will be reimbursed income Tax by the organisation. ----MSM/MSL 13

**<u>MUSI</u>**: IT and Industries minister D.Sridhar Babu today reaffirmed that the Government is committed to rejuvenate Musi River. He made it clear that there is

no going back on the project despite obstacles. He said the government will complete the mission for the sake of future generations. Speaking after inaugurating the South Zone Conference on the “Policies and Strategies Towards Biophilic Urbanism” of the Institute of Town Planners India (ITPI) held by its Telangana Regional Chapter in Hyderabad, the Minister said the true development must go hand in hand with environmental sustainability. Stating that constructing buildings alone does not constitute growth, he stressed on the need for suitable policies.  He pointed out that the state has already set national benchmarks in urban greenery expansion, carbon-neutral growth, water conservation, and sustainable transport. Emphasising the role of technology in designing climate-resilient cities, he called for planning that takes into account climate change, urban flooding, pollution, groundwater depletion, shrinking green cover, and rapid urbanisation. ITPI President N.K. Patel, Secretary General Kul Shrestha among others attended the conference. Planners all over the country attended. ---MSL 17



**RUN:** Over 27 thousand runners ensured participation in the 14th edition of NMDC Hyderabad Marathon of the Hyderabad Runners Society (HRS) in Hyderabad today when it kicked off. The event reinforced its status as the country’s second-largest marathon since 2011. This flagship event promotes running, active lifestyles, and community unity while championing a signature zero-litter campaign, ensuring 100% adherence to sustainability through advanced waste management and plastic recycling initiatives. The marathon spans three days with 5K Fun Run curtain-raiser with over 5 thousand people participating near HITEX Convention Centre. The main race include over 42 km long run, from People’s plaza to GMC Balayogi Stadium Gachibowli tomorrow. There will also

be half marathon and 10K run. Meanwhile, the police have imposed traffic restrictions at several places in view of the Marathon. 12

**UREA- BRS:** The BRS today alleged that the BJP and Congress parties are trying to get rid of their responsibility over sufficient supply of Urea to farmers. Former Minister T Harish Rao in a social media post demanded both the centre and State governments to act of fulfilling the Urea demand instead of making empty statements. Sating that State and Central ministers are making contradictory statements, he alleged the Congress government failed in supplying fertilisers as no other state is facing problem for fertilisers. ---MSL 7

**NATIONAL SPORTS FESTIVAL:** State Sports and Youth Services Minister Vakiti Srihari today stressed the need for parents to take the initiative to encourage children to develop interest in sports from an early age. He inaugurated the nine-day National Sports day Festival at Gachibowli Indoor Stadium in Hyderabad. Speaking on the occasion, he said fostering interest in sports among students from childhood and encouraging them towards playgrounds is beneficial not only for families but also to nation and society as a whole. Sports Authority Chairman Sivasena Reddy said unique programs have been designed to involve people of all ages and categories for nine days. Besides Hyderabad, these events will be held at h=district headquarters even.-----MSL 10



**CPI:** Comrade Suravaram Sudhakar Reddy's last rites will be held tomorrow with official honours. Chief Minister Revanth Reddy has directed concerned officials to this effect. State Chief Secretary Ramakrishna Rao has been asked to issue related directions. ---- 4

**WEATHER:** Light to moderate rains likely at some places in a few districts in Telangana for next 3 days. Met officials informed that rain along with thunderstorm and lightning likely occur at some places. –MSL 3

**SPACE DAY**: Several programs have been held across the country and in Telangana to mark the Second National Space Day. Addressing and event held in Delhi on the occasion, Minister of State for Space Dr Jitendra Singh said opening up the space sector for the private sector was the greatest reform done in the last 11 years. He said, with the mantra of reform, perform and transform the space sector is moving ahead. He said, even during Operation Sindoor, the world witnessed India's space and technology capabilities. Astronaut Group Captain Shubhanshu Shukla said, India has some very big ambitions going forward with the Gaganyaan Mission, the Bharatiya Antriksh Station and eventually landing on the moon. ISRO Chairman Dr V Narayanan said, by 2040, Indian Space Program will be at par with any other space program of the world. NSD 11

**NAVARATHRI:** The police have warned against collecting money and conducting lucky draw in the name of Ganesh Navarathris. Komarambheem - Ashifabad District SP Kanthilal Patil informed that 7 persons have been take into custody for allegedly holding a lucky draw. He warned that PD Act will be used if necessary to curb such acts. Ramagundam Police Commissioner Amber Kishore Jha asked people to lodged complaint if anyone collect money in the name of Ganesh Chaturthi. – PTC's 7



**ADD SPACE DAY :** Science Teacher of Dammanapet Government School in Rajanna Siricilla District, T.Sampath Kumar said the Space sector will provide

enormous opportunities to students. Speaking to Aakashvani on occasion Space Day, he said the Indian Space programmes are indicating their increasing role in space sector. ……..**BYTE Sampath Kumar (English for Urdu) 5**

**UREA MINISTER :** State Transport Minister Ponnam Prabhakar today directed District Collectors to ensure sufficient fertilizer reserves in their respective Districts. He spoke to Collector of Siddipet , Karimnagar and Hanmakonda Districts in this regard. He asked them to file a Mandal values report every day with urea distribution details. PTC Karimnagar 5

**CAMP :** The department of Empowerment of PWD's and Divyangs and Senior citizens will be holding a one day state level camp especially Transgenders, to facilitate them Transgender Certificate Identity and Aadhar services. The camp will be held on 26th this month 10.30 onwards at the Malakpet office in Hyderabad. PN 5

**EMPLOYMENT:** State Mines Minister Vivek Venkat Swamy today asked officials to extend cooperation to each Employment seeker. He held review meeting of Telangana Overseas Manpower COM in Hyderabad. Speaking on the occasion, he said the Government his committed for expanding employment opportunities and development skills. PN 5

**ADD GANESH:** Meanwhile the District Collectors and SPs of Karimnagar, Nalgonda, Bhadradri Kothagudem and Jangoen Districts review the Law Order situation in view of the upcoming festivals. They reviewed arrangements for Ganesh Navarathri and Milad –Un-Nabhi. DESK

**RTI COMMISSIONER :** RTI Commissioners PV Srinivas Rao, Ayodha Reddy and Vaishnavi today informed that about 18 thousand petitions are pending with the State Commission. They informed that the Commission will visit districts to resolve the petitions in phases. They further informed that eversince the commission formed after nearly 10 years, over 3 thousand petitions so far. They spoke in Wanaparthy as part of their visit. **(Sound byte- Srinivas Rao)** --- PTC

**HEADLINES:**

1. Union Coal Minister Kishan Reddy assured of Additional 50,000 tonnes of Urea to Telangana.
2. State Government has reviewed the status of supply of urea to Farmers.
3. Industries Minister D.Sridhar Babu reaffirmed that their Government is committed to rejuvenate Musi River.
4. Nine day - National Sports festival took off in Hyderabad today.

**ORDER:**

KISHAN REDDY- LEAD UREA – UREA BRS –UREA MINISTER- MUSI – CPI // **BREAK**// SPACE DAY – ADD SPACE DAY- RTI COMMISSIONER- NAVARATHRI – SPORTS DAY – RUN – WEATHER – EMPLOYMENT- ADD GANESH – CAMP – IF ITEMS ANY OTHER